అడల్ట్స్ ఓన్లీ కథ



# తెరచాటు చీకటిలో...

''వ్వాట్..!?'' అది రిపడింది ప్రణవ అతడన్నమాటకి.

''ఎస్ అయామ్ టెల్లింగ్ ది ట్రూత్.. ఈ ఫంక్షన్ అయిపోయే లోపు నీ ముగ్గురు ఫ్రెండ్స్‌లో ఒకరికి ముద్దు పెడతాను. అదీ వాళ్ల అనుమతితో'' మరోసారి నొక్కి చెప్పాడు ధన్య.

''పూర్ మేన్! నా ఫ్రెండ్స్ అంత వీక్ కాదు. అనవసరంగా దెబ్బలు తింటావు''

''చూద్దామా?''

''రెడీ..!''

ధన్య ప్రణవ కళ్లలోకి గర్వంగా చూశాడు. మరి కొద్ది సమయం తర్వాత విజయం తనదే అన్నట్టుగా ఆ ఫంక్షన్ హాల్‌లో విజిటర్స్ సీట్స్ కనుపించని విధంగా డయాస్ మీద అడ్డుగా వేసి తెరవెనుక డెకొరేషన్ ఏర్పాట్లలో మునిగారు ధన్య, ప్రణవ ఆమె ఫ్రెండ్స్.

★ ★ ★

ధన్యకి ప్రణవ పరిచయమై సరిగ్గా మూడు మాసాలవుతుంది. అప్పటికి రెండు నెల్ల క్రితం ఆ కాలనీలో సమ్మర్ కోర్స్‌గా వన్ మంత్ మ్యూజిక్ క్లాసెస్ జరిగాయి. ప్రణవ బి.కామ్. ఫైనలియర్ చదువుతోంది. ధన్య డిగ్రీ పూర్తయి ఓ ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. మ్యూజిక్ పట్ల మోజు ఇద్దర్నీ పరిచయం అయ్యేలా చేసింది. అయితే ఆ నెలరోజుల్లో మాట్లాడుకోటానికి వాళ్లిద్దరికీ దొరికిన సమయం చాలా కొద్దే అనాలి. ఒకరి వివరాలు ఒకరు తెలుసుకోగలిగారే తప్ప మనసులు విప్పి మాట్లాడుకునేంత దూరం వెళ్లలేదు. కోర్స్ కంప్లీటయి విడిపోతున్నప్పుడు ప్రణవ ముఖంలో బాధతో కూడుకున్న ఫీలింగ్ మాత్రం గమనించాడు ధన్య.



తిరిగి ఈరోజున కలవటానికి కారణం తమకు మ్యూజిక్ నేర్పిన సర్ ఓ స్పెషల్ ప్రోగ్రామ్ నిర్వహిస్తూ తమని ఇన్‌వైట్ చెయ్యటంతోబాటు నిర్వహణ బాధ్యతలూ ఒప్పజెప్పటం.

ప్రణవ తనతోపాటు ముగ్గురు ఫ్రెండ్స్‌తో వచ్చింది.

అందర్నీ ధన్యకి పరిచయం చేసింది. ప్రణవని కవ్వించాలన్నట్లుగా ''వాళ్లంతా నీకంటే అందంగా వున్నారు'' అన్నాడు ధన్య. ఆ మాటకి అతడ్నేదో రెచ్చగొట్టే మాటన్నది ప్రణవ. ఇద్దరిమధ్య మాటలు కాస్తా చురకలు...చురకలు కాస్తా ఒకరిమీదొకరు బెట్ కాసే వరకు వెళ్లాయి. ధన్య ఓ మెట్టు పైకి వెళ్లి ఫంక్షన్ అయిపోయే లోపున అందరు అమ్మాయిల్లో ఒకర్ని లైన్‌లో పడేస్తాను అన్నాడు.

పావులూరి శివాజీ

అమ్మాయిలు అబ్బాయిల్లో చూసేది 'కాన్ఫిడెన్స్' అయితే తన మనో సుందరిని గెలుచుకోటాన్కి అదే అస్త్రంగా సంధించాడు ధన్య. ఫలితమే వారి మధ్య ఈ చిలిపి సయ్యాటకు తెరతీసింది.

మరికొద్ది సమయంలో ప్రోగ్రామ్ స్టార్టవ్వబోతుందనగా డయాస్‌ని చక్కటి సీనరీలు బ్యాగ్రౌండ్ అలంకరణ చేయడంలో వున్నాడు ధన్య. ఓవైపు ఏవి ఎక్కడ వుంచాలో ప్లాన్ చేస్తూనే మరోవైపు ప్రణవ, ఆమె ఫ్రెండ్స్ కదలికల్ని గమనిస్తున్నాడు. ప్రోగ్రామ్ స్టార్టయితే జనం రద్దీ వుంటుంది కాబట్టి ఆలోపునే తన పందెం గెలవాలన్నది అతడి ప్లాన్. అందుకు మరో ఇరవై నిముషాలే టైముంది.

ప్రణవకి టెన్షన్‌గా వుంది. తను అనవసరంగా ఫ్రెండ్స్‌ని తెచ్చిందేమో... ముగ్గురిలో అతడు ఎవర్ని సెల్క్ట్ చేసుకున్నాడు?

టంతో ''అబ్బ! ఎక్కడా ఒక నిముషం నిలబడనీవు... ఏంటే నీ నస..'' అనుకుంటూ వచ్చింది.

''అక్కడ చేసింది చాలుగాని ఇక్కడ చాలా పనుంది. నువ్వు నా వెంటే వుండు'' అంది ప్రణవ.

''ఏం చెయ్యాలి చెప్పు...'' ప్రీతి విసుగ్గా అన్నది.

''ఈ చివర పట్టుకో''

కాగితం పూల పాకెట్ విప్పుతూ ఓ చివరని ఆమెకందించింది. ఇంతలో అటువైపు వచ్చిన మ్యూజిక్ సర్ ''ప్రణవ! ఈ పని వాళ్లు చేస్తారు. ఒక్కసారి నాతో రా'' అంటూ పిలుచుకెళ్లాడు.

బయట ఎవరో వ్యక్తిని రిసీవ్ చేసుకునే పనిలో పది నిముషాలు పట్టింది.

ఆ పది నిముషాలు ప్రణవ ప్రాణం కొట్టుకులాడ్తూనే వుంది. ప్రీతి జోరు చూస్తూంటే అదతడి వల్లో పడేట్టే వుంది.

ధన్య ఆ కిస్సేదో తన కళ్లముందే చేస్తానని అన్లేదు. లైన్లో పెట్టినట్టు రుజువు చేస్తే అతడు గెలిచినట్టే. తను వెళ్లేసరికి అతడి కళ్లు విజయగర్వంతో మెరుస్తాయేమో!?

## గ్లామర్ అమృత?

**తారలు ఎప్పుడూ అందంగా తయారవ్వాలనుకుంటారు. ఆ అందమే చిత్రాల్లో కూడా కన్పిస్తూ ఉంటుంది. అందాలభామ అమృతారావ్ తన కొత్త చిత్రం అబ్ కె బరాస్‌లో అందాలారబోసే పాత్రలో కన్పించనుంది. అందుకేనేమో ఈమె ఎంతో హేపీగా ఉంది. ఇదిలా ఉంటే షాహీద్‌కపూర్‌తో కలిసి నటించడం ఎంతో బావుందని చెబుతున్న అమృతారావ్ ఈ చిత్రం తర్వాత తన కెరీర్ ఎలాంటి మలుపు తిరుగుతుందో అని ఎదురుచూస్తోంది.**



అంకిత!?

జయ!?

ప్రీతి!?

ఎవర్ని??

వాళ్ల అనుమతితోనే కిస్ చేస్తానన్నాడు. అంటే- ముగ్గురిలో అతడికి ఎవరు బెండవుతారన్నది తను ముందు ఆలోచించాలి. అంకితకి ఆల్రెడి ఎంగేజ్‌మెంట్ అయింది. జయని చేసుకోటానికి ఆమె మేనబావ వున్నాడు. తనకి బావంటే యిష్టం. సో.. బయటికొచ్చి కేవలం ఇరవై నిముషాల వ్యవధిలో అప్పుడే పరిచయమైన వ్యక్తి వలలో పడవలసిన అవసరం ఆమెకి లేదు.

ఇక మిగిలింది ప్రీతి! ఇలాంటి విషయాల్లో అది కొంత ఫాస్ట్. ఐదు నిముషాల పరిచయం చాలు. మగ, ఆడ అని లేకుండా ఇట్టే అల్లుకుపోతుంది. తన నోక్కదాన్ని కంట్రోల్ చేస్తే సరిపోతుందన్న నిర్ధారణకి వచ్చింది ప్రణవ.

ప్రీతికోసం వెదికింది. అప్పుడు తిన్నది మొదటి షాక్! ధన్యకి దాదాపు ఆనుకున్నట్టుగా నిలబడి అతడేదో అన్నదానికి ఒంటిమీద చక్కిలి గింతలయినట్టు పడిపడి నవ్వుతోంది.

''ప్రీతి! ఏయ్ ప్రీతీ! నిన్నే..!'' ప్రణవ దాదాపు అరిచింది.

ప్రీతిని ఆమె డైవర్ట్ చెయ్యటానికే పిలుస్తోందని గ్రహించిన ధన్య ఇద్దరి మధ్య మరికొన్ని మాటలు పొడిగించే ప్రయత్నం చేశాడు.

ప్రణవ పట్టువదలకుండా పిలవ

అసలు ఫంక్షన్‌కి తనొక్కతే కాకుండా వాళ్లనెందుకు వెంటబెట్టుకు రావాలి! వచ్చినా అంకిత, జయలతో సరిపెట్టుకోకుండా ప్రీతినెందుకు తేవాలి! తెచ్చినా ధన్యకెందుకు పరిచయం చెయ్యటం! అతడు యింతన్నా సంస్కారం లేకుండా ఏకంగా ముద్దే పెట్టేస్తానని ఎందుకు పలకటం! పది నిముషాల పరిచయానికే ప్రీతి నోరు తెరుచుకుని అతడి చుట్టూ ఎందుకు తిరగటం!

అసలు అతడ్ని తీవ్రస్థాయిలో రెచ్చగొట్టే మాటలు మాట్లాడ్డం తనదీ తప్పు!

రిసీవ్ చేసుకున్న వ్యక్తిని ఒక చోట కుదురుకోనిచ్చి కంగారుగా డయాస్ దగ్గరకొచ్చింది ప్రణవ. ఫోకస్ బల్బ్ వెలుతుర్లో ధన్య, ప్రీతి టైటానిక్ హీరో హీరోయిన్లలా ఒకరి కళ్లలోకి ఒకరు ఆరాధనగా చూస్తూ కనిపించటం ప్రణవ తిన్న రెండో షాక్!

★ ★ ★

ప్రోగ్రామ్ బిగినవ్వటానికి మరో ఐదు నిముషాలు మాత్రం టైముంది. ఆహూతులు గుంపులు గుంపులుగా చేరుకుంటున్నారు.


ప్రణవ టెన్షన్ నుంచి నెమ్మదిగా కోలుకోసాగింది. జనం పెరిగే కొద్దీ అందరి కళ్లు గప్పి ధన్య ప్రీతిని ముద్దు పెట్టుకోవటం అన్నది జరగని పని.

విజిటర్స్‌కి, తమకి మధ్యవున్న 'తెర' కాస్తా తొలగించేస్తే ఇక ధన్య వశం కాదు.

ఈ విషయంలో తనదే గెలుపు అన్న నమ్మకం క్రమక్రమంగా ఏర్పడసాగింది ప్రణవకి.

సరిగ్గా అప్పుడొచ్చిన మ్యూజిక్ సర్ ''ధన్య! డెకొరేషన్ కంప్లీటయిందా.. జనం వచ్చేస్తున్నారు'' అన్నాడు కంగారుగా.

''ఆ.. కంప్లీట్ సర్!'' అని ధన్య అనటంతోనే బరువుగా రెప్పలు వాల్చిన ప్రణవ ''బట్ వన్ థింగ్ సర్!'' అనటంతోనే తలెత్తింది.




''ఏంటి..!?'' అడిగారు సర్.

''ఓసారి జీరో కేండిల్స్ వెలుతుర్లో షైనింగ్ చెక్ చేసి చూసుకుంటే సరిపోతుంది'' అన్నాడు.

''సరే...త్వరగా కానియ్'' అంటూ వెళ్లిపోయాడతను.

ప్రస్తుతం డయాస్ మీద తను, తన ముగ్గురు ఫ్రెండ్స్ మరో సర్వెంట్, ధన్య తప్ప మరెవ్వరు లేరు.

అనుకున్నది సాధించటానికి ధన్య చాలా తెలివైన ట్రిక్ ప్లే చెయ్యబోతున్నాడని గ్రహించిన ప్రణవ గుండె వేగంగా కొట్టుకోవటం మొదలుపెట్టింది.

ప్రోగ్రామ్‌లో భాగంగా జీరో బల్బ్ వెలుతుర్లో డయాస్ డెకొరేషన్ చెక్ చేసి చూసుకోడం అవసరమే. కాని..

జీరో బల్బ్ వెలిగే ముందు ఇక్కడున్న లైట్స్ ఆఫ్ చెయ్యటం అన్న దగ్గరే గుండె ఆగినంత పనయింది.

అంటే.. కొద్దిక్షణాల పాటు ఇక్కడంతా చీకటన్నమాట! అది అతడి చేతుల్లో పనే కాబట్టి ఎన్ని క్షణాలయినా కావచ్చు). అప్పుడు చూసింది.

స్విచ్ బోర్డ్ ధన్య చేతికి దగ్గరగాను, ప్రీతి అతడికి సరిగ్గా నాలుగడుగుల దూరంలోను ఉండటం...! ధన్య కోసమే ఆ ఎదురుచూపన్నట్టుగా నిలబడి వుంది.



ప్రణవలో ఒక రకమైన కాంట్రావర్షన్.. ఓడిపోతానన్నది కాదు. తాను పొందనిది, తనది అనుకున్నది ఎవరో తన్నుకుపోతున్నప్పటి ఉద్వేగం.

ధన్య లైట్స్ ఆఫ్ చేస్తాడు. అంతా చీకటి అవుతుంది. సెకన్లలో ప్రీతిని చేరుకుంటాడు. గట్టిగా కౌగిలించుకుని పెదవులు పెదవులు ఏకం చేసి...

నో!! బిగ్గరగా అరవాలన్పించింది ప్రణవకి. ప్రీతి అలా అరవదు. ఎందుకు అరుస్తుంది. తనకి సిగ్గా...శరమా! పైగా అతడు చేసిన పనికి మురిసిపోతుంది.

కొత్త పెళ్లికూతురు అవుతుంది.

ఇదంతా తను చూసి ఊరుకోగల్గుతుందా? అలా జరక్కుండా వుండటానికి రెండే మార్గాలు.

ప్రీతిని అక్కడ్నుంచి లేకుండా చెయ్యటం-కానీ ఆమె కదిలే లోపునే లైట్స్ ఆరిపోవటం ఖాయం.

రెండోది ధన్యని లైట్స్ ఆర్పకుండా చెయ్యటం. దొరికిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేని అసమర్థుడైతే అసలీ పందేనికే సిద్ధం కాడు తను. కాబట్టి ఇదీ సాధ్యం కాదు.

కిం కర్తవ్యం..!?

ప్రణవ బుర్ర పాదరసంలా పనిచెయ్యటం మొదలుపెట్టింది.

ధన్య చూపుడు వేలు స్విచ్ బోర్డ్ మీదికి వెళ్తుండగా నాలుగు అంగల్లో ప్రీతికి అడ్డుగా నిలబడిందామె.

సరిగ్గా ధన్య కోరుకున్నది అదే!

లైట్స్ ఆరిపోయాయి.

తెరచాటున కటిక చీకటి ఒక్కసారిగా అలుముకుంది. బయట నుంచి మాటలు తప్ప అక్కడంతా నిశ్శబ్దం.

ప్రణవ గుండెల్లో ఉద్వేగం. నీళ్లల్లో నల్ల బంగారు చేప పిల్లల్ని మరిపించే ఆమె చేప కళ్లు చీకట్లో నిక్కబొడుచుకుని చూస్తున్నాయి. మిలైనంత వేగంగా పరిసరాల్ని అంచనా వెయ్యటడానికి ప్రయత్నిస్తున్నాయి.

ఊహాతీతం.. అవధులు చూడని స్వప్నం. ఒకే ఒక్క ఉలికిపాటు.. పిడుగుపాటు.. జలదరింపు.. ఏ మూలనో ఆరాటం చెందే ఆ ఆడమనసే అప్పుడు పొందే అనుభవానికి రక్షణ కవచం.


## సెంటిమెంట్

**కొన్ని సినిమాల గురించి ఎంతో చర్చ జరుగుతూ ఉంటుంది. నవీనతార ఇలియానా గురించే చర్చించుకుంటున్నారు. ఇప్పుడు యూత్ హీరో ప్రభాస్ సరసన ఇలియానా నటిస్తోంది. ఇప్పటికే ఆమె నటించిన దేవదాసు చిత్రం సంక్రాంతికి విడుదలవుతోంది. ఈ చిత్రంతో పాటూ ఈ భామ మహేష్‌బాబుతో కలిసి 'పోకిరీ'లో నటిస్తోంది. ప్రభాస్‌తో నటించే చిత్రం ఆమెకి మూడోచిత్రం. మహేష్‌బాబు, ప్రభాస్‌లతో కలిసి నటించడం తనకెంతో సంతోషాన్ని ఇస్తోందంటోంది ఇలియానా. ఈ మూడు చిత్రాల విజయావకాశాలే ఆమె భవితని నిర్ణయిస్తాయి.**

వెచ్చటి శ్వాస ఆమె మెడవంపు నుంచి మొదలయి బుగ్గల్ని కాల్చసాగింది. ఆమెకి సెన్స్ తెలిసేలోపునే జరిగిపోయిందంతా.

అతడి పెదవులు ఆమె పెదవులపై గాఢ ముద్ర వెయ్యటం.. పరువాలు పొంగిన పూబోడి దేన్నయితే యుగాల తరబడి కోరుతుందో ఆ చుంబనం.. మధురానుభవం- క్షణాలు ముడిబడి తియ్యగాను- బాధగాను.. విడివడి.. అతను దూరం జరిగాడు.

చీకటి తెరచాటున పెద్ద ఎత్తున వెలుతురు. టప్‌మని తెరుచుకున్న ప్రణవ





కళ్లల్లా. ప్రణవ సెన్స్‌లోకొచ్చేప్పటికి ఆమె కుడిచేతిలో ఓ లెటర్ కలుక్కుమంది. దాన్ని తిన్నగా తన హాండ్ బ్యాగ్‌లోకి చేర్చి ఫంక్షన్ అయిపోయేంత వరకు అక్కడేం జరగనట్టు వుండిపోవటానికే ప్రయత్నించింది.

★ ★ ★

ప్రణవ గదిలో లైటు వెలుగుతూంది. ధన్య రాసిన లెటర్ చేతుల్లోకి అపురూపంగా తీసుకుని చదవసాగింది.

''ప్రణవ! ఎక్కడ్నుంచొచ్చిందీ అబ్బాయికింత ధైర్యం అనుకుంటున్నావు కదూ! రోజుకి కనీసం పదివేల పద్మాలైనా మాట్లాడనిదే పొద్దు పోదనిపించే ఆడవాళ్లు ఒక్క ప్రేమ విషయంలో మాత్రం మౌన మార్గాన్నే ఆశ్రయిస్తారట. మన మొదటి పరిచయం జరిగిన రోజునుంచీ నీ కళ్లల్లో భావాల్ని చదివే ప్రయత్నం చేస్తూనే వున్నాను. నేను నిన్నెంత ఇష్టపడుతున్నానో నువ్వు నాకంత ప్రిఫరెన్స్ ఇస్తున్నావని ఎప్పుడో గ్రహించేశాను.



ఇదిగో.. ఈ ఫంక్షన్‌లో పూర్తిగా బయటపడిపోయి నా మార్గం సులువు చేశావు.

నేను ప్రీతిని కవ్వించినట్టు నటించే ప్రతిసారి నీ మొహంలో భావాలు గమనించాను. ఇకపోతే అవతలివారి అనుమతి తోనే కిస్ చేస్తానన్నాను కదూ... ఎప్పుడైతే క్లయిమాక్స్‌లో జరగబోయేది ఊహించి ప్రీతికి అడ్డుగా నిలిచావో అప్పుడే నీ నుంచి నాకు పర్మిషన్ గ్రాంటయింది. ఈ బంధం జన్మజన్మల బంధంగా మారాలని కోరుకుంటున్నాను.

కాబట్టే కొంత అడ్వాన్స్ అయ్యాను.. క్షమించవూ..!

ఇట్లు
ధన్య''

ప్రణవ ఆ లెటర్‌ని మళ్లీ మళ్లీ చదివింది. తెలిపోతున్న మనసుని వెదికి పట్టుకోటం కనురెప్పలు వాలే వరకు ఆ రాత్రి ఆమెకు సాధ్యం కాలేదు.

తర్వాత పెళ్లిచూపులప్పుడు మరోసారి మనసు గుగుర్పాటుకు గురయ్యింది.

★ ★ ★

శోభనం గది తలుపులు ఎప్పుడో బిగుసుకుపోయాయి. గది మధ్యలో పందిరి మంచం. మంచం చుట్టూ పై నుంచి కిందికి వేలాడుతూ తెరల మాదిరి మల్లెల దండలు. ఆ తెరల మధ్య కుందనపు బొమ్మలా ఒదిగి కూర్చున్న ప్రణవ.

ఆమెకు దగ్గరగా జరుగుతూ ధన్య..

''స్విచ్ ఆఫ్ చెయ్యనా'' అన్నాడతను.

''అమ్మో!?'' అందామె.

''దేనికి భయం...!'' అన్నాడు.

''స్విచాఫ్ చేసి మీరేం చేస్తారో నాకవగతం కాబట్టే..!''

నవ్వాడతను. ''అందుకే ఆఫ్ చెయ్యాలి మరి..'' అన్నాడు.

''వద్దు బాబూ!'' అంది.

వాళ్లిద్దరు అలా వాదులాడుకుంటున్నారు. ఒక్కోసారి పవరాఫీసువాళ్లు 'గుడ్‌సెన్స్' అన్పించుకుంటుంటారు. అదే జరిగింది. కరెంట్ పోయింది.

ఒక్కసారిగా చీకటి- నిశ్శబ్దం.

సన్నగా వణుకుతున్న ప్రణవ పెదవుల్ని తన పెదవులతో జత చేయటానికి మరోసారి ఆయత్తమవుతున్నాడు ధన్య.

☆

## ఒకరికి ఒకరై...

**ప్రేమికులు ఒకరినొకరు విడిచి ఉండలేరు. అందునా తన ప్రియుడు విదేశాల్లో షూటింగ్‌కి వెళ్తే ఆ విరహం ఎంత బాధాకరం. అఫ్ఘాన్‌కెళ్లి టైఫాయిడ్ బారిన పడిన జాన్ అబ్రహాం ఈమధ్యే ముంబైలోని లీలావతి ఆస్పత్రిలో జాయినైన సంగతి తెలిసిందే. తన ప్రియుడ్ని చూసేందుకు బిపాషా బసు అక్కడికెళ్లిందిట. జ్వరంతో బక్కచిక్కిన జాన్‌ని చూసి బిపాషా చాలా బాధపడిందిట. ఈమె చూసిన జాన్ హేపీగా ఫీలయ్యాడట. అదే హాస్పిటల్‌లో అమితాబ్ కూడా చికిత్స పొందుతుండడం విశేషం. మొత్తానికి జ్వరం వీరిని ఇలా కలిపిందన్న మాట.**